పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా అదనపు ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: పదవ తరగతి పరీక్ష కేంద్రాలను అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)యం.వెంకటాద్రి సోమవారం రాయచోటి టౌన్ నేతాజీ సర్కిల్ పరిధిలోని, ప్రభుత్వ జూనియర్ కళాశాలను డీఈవో డాక్టర్ కె.సుబ్రహ్మణ్యంతో కలిసి సందర్శించారు. అనంతరం మాసాపేట జిల్లా పరిషత్ హైస్కూల్, లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ లో జరుగుతున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. పరీక్షా కేంద్రాల చుట్టూ ఉన్న పరిసరాలను, తీసుకున్న భద్రతా చర్యలు, పరీక్షలు జరుగుతున్న తీరును అదనపు ఎస్పీ పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు, సిబ్బందిని ఆదేశించారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఫిర్యాదులపై సత్వరం స్పందించి న్యాయం చేయాలి

'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్

విశాలాంధ్ర-కడప క్రైం: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) లో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక'(పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి సమస్యను విని, సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, వారి సమస్యను పరిష్కరించాలని సూచించారు. 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులకు సిబ్బంది సహాయం చేసి ప్రశాంతంగా తమ సమస్యను వివరించడానికి సహాయం చేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ కె. ప్రకాష్ బాబు డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పి.ఎస్ డిఎస్పీ రమాకాంత్ పాల్గొన్నారు.

జెసి ఎదుట

ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్: కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న గ్రీవెన్ సెల్ లో జాయింట్ కలెక్టర్ ఎదుటే ఓ యువకుడు ఒంటి పై పెట్రోలు పోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడడంతో కొద్దిసేపు ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా వున్నాయి. చాపాడు కు చెందిన విశ్వనాథ్ రెడ్డి తన భార్య అనారోగ్యానికి గురి కావడంతో ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించు కునేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజును కలిశాడు. నాలుగైదు సార్లు కలిసినా ఆయన సరైన రీతిలో స్పందించక పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్ సెల్ కార్యక్రమంలో పాల్గొని ఈ సమస్యను జాయింట్ కలెక్టర్ అధితి సింగ్ దృష్టికి తీసుకు వచ్చారు. తన భార్య అనారోగ్యానికి గురి కావడంతో శస్త్ర చికిత్స చేయించే విషయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిని కలిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరించారని జె.సి.కి తెలిపారు. తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇంతలో తన వెంట

2

ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు :కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను శ్రద్ధతో బాధ్యతగా పరిష్కరించాలని నిర్లక్ష్యం వహించే అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను హెచ్చరించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం-పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. మొత్తంగా 300 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, ఆర్డీవో శ్రీనివాసులు, ఎస్ డిసి రమాదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అటు ఎండ - ఇటు బోండాం

ఉపశమనం కలిగిస్తున్న కొబ్బరినీళ్లు

విశాలాంధ్ర-పులివెందుల: వేసవిలో కొబ్బరి నీళ్లు కాస్త ఉపశమనం కలిగిస్తున్నాయి. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో చాలామంది ఆరోగ్యాన్ని కాపాడుకునే నిమిత్తం కొబ్బరి బొండాలను ఆశ్రయిస్తున్నారు. ముమ్మందు ఎండ తీవ్రత ఉష్ణోగ్రతల అధికంతోపాటు వడగాలులు వీస్తాయని, జాగ్రత్తలు పాటించాలని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. వీలైనంతవరకు ఎండలకు తిరగకుండా ఇంటిలోనే ఉండిపోవడం శ్రేయస్కరమని మరోవైపు అధికారులు సలహా ఇస్తున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ దఫా ఎండలు భగ్గుమనడం ప్రజలను కలవరపాటుకు గురిచేస్తోంది. ఈ పరిణామ క్రమంలో ఉదయం ఎనిమిది గంట గంటల నుంచి ఎండకు తిరగకుండా ఇంటిలో లేదా చెట్టు కింద లేదా చల్లని వాతావరణంలో ఉండిపోవడం మంచిదని వైద్యులు చెబుతున్నారు. కొబ్బరి నీళ్లలో ఉండే సరైన యాంటీ ఆక్సిరెంట్ స్థాయిలు శరీరంలోని కిడ్నీ కాలేయం పనితీరును నియంత్రిస్తుంది. తరువాత శరీరంలోని టాక్సిన్లను అక్సిడెంట్లు డీ హైడ్రేటింగ్ ఫార్ములా కలయిక సహజ శరీర పనితీరును మెరుగు పరుస్తుంది. అందుకే వేసవిలో కొబ్బరి నీళ్లు తాగమని వైద్యులు కూడా సలహా ఇస్తుంటారు. సాధారణంగా వేసవిలో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం సహజం. ప్రభుత్వం స్పందించి ముమ్మందు భయంకరమైన ఎండలు, వడగాలులు చెబ్బకు గురి కాకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుద్యోగ భృతి ఇవ్వండి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్: రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా అఖిలభారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ కడప జిల్లా సమితి ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం ప్రజా ఫిర్యాదుల నోడల్ అధికారికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పెద్దులపల్లి ప్రభాకర్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ నాగేంద్ర లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తాం,ఉపాధి కల్పిస్తాం,ఉద్యోగాలు లేకపోతే నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని మాయమాటలు చెప్పి నిరుద్యోగుల ఓట్లు దన్నుకొని అధికారంలోకి వచ్చి 9 నెలలు అవుతున్న నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం దుర్మార్గమని వారు పేర్కొన్నారు.మేము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ప్రకటన చేసి దాదాపు రాష్ట్రంలో 28 వేల పైచిలుకు ఉపాధ్యాయ పోస్టులు ఉంటే కేవలం 13647 పోస్టులు మాత్రమే ప్రకటించడం అవి కూడా తేదీల మీద తేదీలు వాయిదాలు వేసుకుంటూ కాలయాపన చేయడం సిగ్గుచేటని, మెగా డీఎస్సీ పేరుతో ఎప్పుడు నోటిఫికేషన్ వదులుతారా అని నిరుద్యోగులు వేలకు వేల ఫీజులు చెల్లించి కోచింగ్ తీసుకుంటూ కోచింగ్ సెంటర్లలో మగ్గుతు నోటిఫికేషన్ వదులుతారేమో అని ఆశగా ఎదురుచూస్తున్నప్పటికీ వారి ఆశలు ఆవిరవుతున్నాయని వారన్నారు. కానిస్టేబుల్ ఉద్యోగాలు కూడా మెయిన్స్ ఎగ్జామ్ కు నిరుద్యోగులు ప్రిపేర్ అయి ఉన్నారని అవి కూడా త్వరలో విడుదల చేయాలని,అలాగే రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో దాదాపు 2 లక్షల 30 వేల పై చీరలకు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిపై జాబ్ కేలండర్ విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అయ్యా ముఖ్యమంత్రి గారు మీరు ఎలాగో ఉద్యోగాలు ఇవ్వలేరు కనీసం నిరుద్యోగ భృతి 3000 మంజూరు చేయండి అని వారు కోరారు. ప్రభుత్వాన్ని నిలదీస్తామని వారి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ నవీన్ మరియు నిరుద్యోగులు పాల్గొన్నారు.

జెసి ఎదుట ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు

(మొదటి పేజీ తరువాయి) తెచ్చుకున్న పెట్రోలు బాటిల్ ను ఒంటిపైపోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు విశ్వనాథ్ రెడ్డి చేతిలోని పెట్రోలు బాటిల్‌ను తీసుకొని ఆత్మహత్యాయత్నాన్ని విరమింప చేశారు. దీంతో కొద్ది సేపు ఉద్రిక్తత చోటు చేసుకొంది. ఆ తర్వాత విశ్వనాథ్ రెడ్డికి పోలీసులు, అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపి వేశారు. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ అక్టోబరు 29న తన భార్యకు ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రిలో ట్యూబెక్టమీ ఆపరేషన్ చేయించామన్నారు. ఆ సమయంలో ఇలియారాణి ఆపరేషన్ చేసే సమయంలో పేగుకు రంధ్రం పెట్టడంతో తీవ్ర అనారోగ్యానికి గురవ్వడంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది కాపాడుకున్నామన్నారు. తన భార్యకు నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేసిన ఇలియారాణి పై చర్యలు తీసుకోవాలని గత మూడు నెలలుగా డి.ఎం.అండ్.హెచ్.ఓ నాగరాజుకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించు కోలేదన్నారు. దీంతో ఆర్థికంగా, మానసికంగా కుంగి పోయామన్నారు. వైద్యాధికారి డాక్టర్ ను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్యాధికారి నాగరాజు, డాక్టర్ ఇలియా రాణి పై చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి విజ్ఞప్తి చేసినా పట్టించుకోక పోవడం వల్లే తాను ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డానన్నారు.

అధ్యాపకులకు గౌరవాభివందన సభ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్:కెఎస్.ఆర్.ఎం ఇంజినీరింగ్ కాలేజ్ (అటానమస్), కడప ఆధ్వర్యంలో "అధ్యాపకుల విశేష సాధనలకు పురస్కారాల పంపిణీ, అభినందన కార్యక్రమం" ఘనంగా నిర్వహించారు. పరిశోధన ప్రచురణలు, సర్టిఫికేషన్లు, ఇతర విద్యా నైపుణ్యాల్లో విశేష ప్రతిభ కనబరిచిన అధ్యాపకులకు గౌరవాభివందనలు అందజేయడంతో పాటు, ప్రోత్సాహక నగదు బహుమతులు కూడా పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి మాట్లాడుతూ మా అధ్యాపక బృందం చేస్తున్న పరిశోధనలు అగ్రశ్రేణి సర్టిఫికేషన్లు విద్యార్థులకు కొత్త అవకాశాలను అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పురస్కారాలు వారి ప్రతిభను మరింత పదునెక్కించేందుకు ఉద్దేశించబడ్డాయని చెప్పారు. ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ఎండి డాక్టర్ కె. చంద్ర ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ "గురువులు నాణ్యతతో కూడిన విద్యను అందించడమే కాదు, పరిశోధన, నవీన ఆవిష్కరణల్లో భాగస్వామ్యం కావడం ఎంతో అవసరమని తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహక కార్యక్రమాలు మరింత ఉత్సాహాన్ని కలిగిస్తాయని" చెప్పారు. కె. మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ "జ్ఞానం అనేది పంచుకుంటే పెరుగుతుందని పేర్కొన్నారు. పరిశోధనల ద్వారా విజ్ఞానాన్ని విస్తరించడం, నూతన ఆవిష్కరణలను ముందుకు తీసుకురావడం అధ్యాపకుల కర్తవ్యంగా మారిందని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలు అధ్యాపకుల్ని మరింత నూతన పరిశోధనలకు ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. విద్యా రంగం అభివృద్ధికి ఇలాంటి గొప్ప ముందడుగులు అవసరమని అభిప్రాయపడ్డారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధన, నూతన ఆవిష్కరణలు మాత్రమే ఒక విద్యా సంస్థను ప్రతిష్టాత్మక శిఖరాలకు తీసుకెళతాయన్నారు. డాక్టర్ ఎం. వి. నారాయణ, డీన్ - రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ మాట్లాడుతూ అధ్యాపకులు తమ పరిశోధ నలను మరింత విస్తృతంగా జరిపి, విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రొఫెసర్లు, అధ్యాపక బృందం పాల్గొని విజేతలను అభినందించారు.

నూతన చైర్మన్ గా ఎన్నికైన

రమణకు ఘన సన్మానం

అభినందనలు తెలిపిన రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్

విశాలాంధ్ర -రాజంపేట: ఉమ్మడి కడప జిల్లాలోని యోగి వేమన యూనివర్సిటీ పరిధిలో గల 70 ప్రైవేటు డిగ్రీ కళాశాలల అసోసియేషన్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన రాజంపేట గీతాంజలి విద్యాసంస్థల అధినేత ఎస్. వి.రమణకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. అందులో భాగంగానే మంగళవారం రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఆర్ఎస్ రోడ్డులో ఉన్నటువంటి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు, అభిమానులు నడుమ ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ ఎస్వీ రమణ గీతాంజలి విద్యాసంస్థల అధినేతగా లయన్స్ క్లబ్ తరపున ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు హర్షణీయమన్నారు. ఇటువంటి నేపథ్యంలోనే ఉమ్మడి కడప జిల్లాలో యోగి వేమన యూనివర్సిటీ అనుబంధ ప్రవేట్ డిగ్రీ కళాశాలకు చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. సేవా రంగంలోనే కాకుండా విద్యారంగంలో కూడా ఇటువంటి పదవులను మరెన్నో అధిరోహించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. అనంతరం ఆయనను శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు టీ. లక్ష్మీనారాయణ, భువనగిరి పల్లి నరసింహ, నాగినేని నాగేశ్వర్ నాయుడు, కలి శెట్టి రమేష్, సుధాకర్, అబ్బి గారి గోపాల్, రవి నాయుడు, తోటా రామయ్య పాల్గొన్నారు.

తుపాకీతో బెదిరించిన వ్యక్తిపై

చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప క్రైం: కడప సిటి, అంగడి వీధిలో వుండు "మదీన మస్జిద్" వున్నది. సదరు మస్జిద్ వద్దకు అంగడి వీధి నివాసి గౌసియా కుమారుడు టి. షారుక్ (దూదేకుల) (లడ్డు పిచ్చన్న) అతను మదీన మస్జిద్ వద్ద ప్రార్థన సమయములో వచ్చి కమిటీ సభ్యులను మస్జిద్ వచిన వారిని బెదిరించి మీరు గనుక మస్జిద్లో లౌడ్ స్పీకర్ వినియోగించిన అతని వద్ద ఉన్నగన్ తొ. స్పీకర్లును కాల్చడమే కాకుండా మస్జిద్కు వచ్చిన వారికి కూడా కల్చుతానని బెదిరించాడని. ఇటువంటి వ్యక్తిపై తగు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నాయకులు కాసింఖాన్ కుమారుడు మన్సూర్ అహ్మద్ జిల్లా ఎస్పీకి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అక్కడ ప్రార్థన వచ్చిన వారినే కాకుండా, కడప ఎమ్మెల్యేకి ఏ సంబంధము లేకపోయిన, చేశాడని. ఇతని వల్ల మస్జిద్ కమిటీ వారికి, అక్కడ ప్రార్థన చేసే వారికి ప్రాణపాయము వున్నది. ఇతనిని ఇలాగే వదిలేస్తే ఇతనిని చూసుకొని మరికొందరు రెచ్చిపోయి ఆఘాయిత్యాలు చేసే ప్రమాదము ఉందని. . ఇతను తిట్టిన తిట్లు బెదిరింపులు విడియో రికార్డు చేసినాము. ఇతని వల్ల మతసామ్రస్యము దెబ్బతింటుందాని. ఇటువంటి సంఘవిద్రోహ చర్యలకు పాల్పడుతున్న వ్యక్తిని, చట్టరీత్య చర్యలు తీసుకొని శాంతి భద్రతలు కాపాడాలని జిల్లా ఎస్పీకి వినతి పత్రం సమర్పించామని తెలిపారు.

వక్ఫ్ బోర్డ్ సభ్యులు బేపారి జాకీర్ ఆహ్మద్‌కు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ గౌరవ సభ్యులుగా నియమితులైన బేపారి జాకీర్ ఆహ్మద్‌ను ప్రొద్దుటూరు బార్ కౌన్సిల్ ముస్లిం అద్వకేట్లు ఘనంగా సన్మానించారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ప్రొద్దుటూరు బార్ కౌన్సిల్‌కు చెందిన ముస్లిం అద్వకేట్లు ఇఫ్తార్ విందుని స్థానిక ముస్లిం కమ్యూనిటీ హాల్ నందు ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా బేపారి జాకీర్ ఆహ్మద్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఈ పదవి తనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని, అలాగే ముస్లిం సమాజం కోసం, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. మసీదులు, దర్గాలు, మదరసాలు మరియు ముసాఫిర్ ఖానాలకు సంబంధించి ఎటువంటి సమస్యలనైనా తన దృష్టికి తీసుకువస్తే తాను రాష్ట్ర వక్ఫ్ బోర్డు దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు. తనను సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి న్యాయవాదికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఇంతటి గౌరవప్రదమైన పదవి ఇచ్చినందుకు గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్, ముస్లిం మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్‌కు, పెద్దాయన, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, యువ నాయకులు నంద్యాల కొండారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ముస్లిం సీనియర్ అడ్వకేట్ దాదాపీర్, జీలానీ, అబిద్ హుస్సేన్, లాలు సాహెబ్, నూరుల్లా, షకీర్, ఫిరోజ్, కరీముల్లా బేగ్, షఫీ బేగ్, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINSERV

కార్పొరేట్ ఆఫీస్ : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, సి/ఓ. బజాజ్ ఆటో లిమిటెడ్ కాంప్లెక్స్, ముంబై-పూనె రోడ్డు, అకృది, పూనె-411035

బ్రాంచ్: 113, 114, 2వ అంతస్తు, సాయి ఆర్కేడ్, నం. 42/112, మెయిన్ రోడ్, ఎస్‌కెడిఆర్ కాలనీ, ఎన్‌జిఓ కాలనీ, కడప, పుట్టంపల్లి, ఏపి

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఎం/ఎస్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకం దారు ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహరుణగ్రహీత(లు) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుంచి హామీగాపెట్టిన ఆస్తిపై హోమ్ లోన్(లు)/లోన్(లు) కొరకు తీసుకున్న అసలు మొత్తం అలాగే దానిపై వడ్డీ, వ్యయం చేసిన ఇతర చార్జీలను తిరిగి చెల్లించటంలో విఫలమైన పర్యావసానంగా వారి రుణం(లు) ఫిబ్రవరి-01, 2020న నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పిఏలుగా) మారిపోయినవి. ఇందుకనుగుణంగా సెక్యూరిటైజేషన్ అండ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) మరియు దాని నిబంధనల క్రింద చివరిగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసు (లు) పంపడమైనది. అయితే సదరు నోటీసులు అందజేయబడక తిరిగి పంపబడినవి. కనుక ఎప్పటికప్పుడు రుణ సౌకర్యాల కింద వినియోగించుకున్న బకాయిలను చెల్లించవలసిందిగా ఈ ప్రచురణ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)కు ఇందు మూలముగా తెలియజేయడమైనది.

లోన్ ఎకౌంట్ నం./రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) యొక్క పేరు	హామీగాపెట్టిన/తాకట్టు పెట్టిన స్థిర ఆస్తి/ నిర్బంధం విధించే ఆస్తి వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
లోన్ఎకౌంట్ నం: **P6T2PBD2164322** **1. కుతలగారి రెడ్డి ప్రసాద్ తండ్రి వెంకటయ్య** కె. ఆర్/ఓ. 11 5 423 కృష్ణా హాస్పిటల్ నీలోఫర్ రోడ్ లక్డికాపుల్ హైదరాబాద్ తెలంగాణ 500006 మరియు ఆర్/ఓ. 4/25 కొత్త బగ్గిడిపల్లి రాజంపేట (మండలం) కడప ఏపి 516115 వద్ద కూడా **మరియు** ఆర్/ఓ. చింతల్‌కోన (వి) పిలపత్తూర్ (పీఓ) రాజంపేట (ఎం) కడప జిల్లా ఆంధ్రప్రదేశ్ 516115 **మరియు** ఆర్/ఓ. డి-44 సిద్ధార్థ మెడికల్ కాలేజ్ రోడ్ ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గుణదల విజయవాడ (అర్బన్) వి పాలిటెక్నిక్ కృష్ణ విజయవాడ (అర్బన్) ఆంధ్రప్రదేశ్ 520008 **మరియు** డి.నం.9-380 -ఎఫ్-3 సర్వే నం.396 వార్డు నెం 9, కడప జిల్లా రాజంపేట ఉప జిల్లా. యర్రబల్లి మన్నూరు గ్రామపంచాయతీ, రాజంపేట మున్సిపాలిటీ రాజంపేట్ కడప, ఆంధ్రప్రదేశ్ 516115 వద్ద కూడా. **2. కుతలగారి వెంకటయ్య & 3. కుతలగారి నాగమ్మ భర్త కుతలగారి వెంకటయ్య** వ.నం. 2 & 3 ఇద్దరి నివాసం: చింతలకోన రాజంపేట కడప ఆంధ్ర ప్రదేశ్ 516115.	ఆంధ్రప్రదేశ్, కడప, రాజంపేట, రాజంపేట మున్సిపాలిటీ, యెర్రబల్లి మన్నూరు గ్రామ పంచాయతీ, కడప జిల్లా, రాజంపేట సబ్ జిల్లా, వార్డ్ నం.9, సర్వే నం.396, డి.నం. 9-380-ఎఫ్-3 యొక్క ఆస్తి మొత్తంగా. సరిహద్దులు: ఐటెమ్ 1: తూర్పు-మునిసిపాలిటీ సిమెంట్ రోడ్డు; పడమర- జెడ్‌పిహెచ్ స్కూల్ కాంపౌండ్ వాల్; ఉత్తరం- పుట్టం రెడ్డి వెంకట రమణ రెడ్డి స్థలం; దక్షిణం-ఉద్దం సుబ్బమ్మ స్థలం మరియు 24.02.2025 నాటికి ఇతరులు/ చిట్టాలపల్లె పట్టా ఆది లక్ష్మమ్మకు ఇతరులు అమ్మిన స్థలం ఇతరులకు ఐటెమ్ 2: తూర్పు- 16 లింకులు వెడల్పు రాస్తా; పడమర- జెడ్‌పీహెచ్ స్కూల్ కాంపౌండ్ గోడ, ఉత్తరం- పార్వతమ్మ స్థలం; దక్షిణం-హెచ్/ఓ. ఉద్దండం సుబ్బమ్మ స్థలం మరియు ఇతరుల స్థలం.	**24.02.2025** 24.02.2025 నాటికి **రూ.29,43,224/-** (ఇరవై తొమ్మిది లక్షల నలభై మూడు వేల రెండు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే

అందజేయబడని నోటీసు(లు)కు ప్రత్యామ్నాయంగా ఈ చర్య తీసుకోబడుచున్నది. ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోగా పైన డిమాండు చేయబడిన బకాయి మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీతో చెల్లించవలసిందిగా పైన ప్రస్తావించబడిన రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)/హామీదారు(లు) లకు సూచించడమైనది. మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి అందుబాటులో ఉన్న ఇతర పరిష్కార హక్కులకు భంగం కలగకుండా) సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి స్వాధీనం చేసుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడతాయి. పైన ప్రస్తావించబడిన ఆస్తులపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ చార్జి కలిగియున్నందున పైన పేర్కొన్న వ్యక్తులు ఎటువంటి అన్యాక్రాంతాలకు, థర్డ్‌పార్టీ ప్రయోజనాన్ని సృష్టించడానికి ప్రయత్నించరాదని కూడా సూచించడమైనది.

తేది: 18.03.2025, ప్రదేశం: ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

గృహ నిర్మాణ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం

విశాలాంధ్ర -ముద్దనూరు: సొంత ఇంటి నిర్మాణం కోసం గృహ నిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు ఎంపీడీఓ ముకుంద రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద దరఖాస్తు చేసుకొని పలు కారణాలవల్ల తమ గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోలేని ఎస్సీ, ఎస్టి, బీసి లబ్ధిదారులు అందరికీ రాష్ట్ర ప్రభుత్వం తమ గృహాల నిర్మాణాన్ని పూర్తిచేసుకొనుటకు అదనపు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందిస్తుందని , ఈ అదనపు ఆర్థిక సహాయంలో భాగంగా ఎస్సీ, బీసీలకు 50వేల రూపాయలు , ఎస్టీ సామాజిక వర్గానికి 75 వేల రూపాయలు అందిస్తున్నట్లు తెలియజేశారు. గృహ నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకుని అసంపూర్తిగా ఉన్న లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయం కోసం గ్రామ సచివాలయంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదా హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్ వారిని సంప్రదించాలని ఎంపీడీవో తెలియజేశారు.

ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర- రామాపురం: మండల పరిధిలో డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఏపీ ఆదర్శ పాఠశాలలో సోమవారం జరిగిన తెలుగు పరీక్షకు 522 మంది పదో తరగతి పబ్లిక్ పరీక్షలు విద్యార్థులు నిర్వహించే రాశారని చీఫ్.చంద్రశేఖర్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ వెంకటరమణలు తెలిపారు. డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 192 మంది విద్యార్థులు ఏపీ ఆదర్శ పాఠశాలలో రెగ్యులర్ 200 మంది. ఓపెన్ స్కూల్ విద్యార్థులు ఏపీ130 విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు పరీక్షలు విద్యార్థులు ప్రశాంతంగా రాశారని వారు తెలిపారు. మండలం పరిధి లోని 14 పాఠశాలలకు సంబంధించిన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాశారన్నారు. పరీక్షకు రాసేందుకు వచ్చిన విద్యార్థులు అర్ధగంట ముందుగానే పరిచయానికి చేరుకున్నారు.

విద్యార్థులకు థైరాయిడ్ పై అవగాహన

ఐయోడిన్ పరీక్షలు తప్పనిసరి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలం పరిధిలోని మడితాడు పంచాయతీ మడితాడు జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో సోమవారం 6 నుండి 12 సంవత్సరం లోపు విద్యార్థులకు థైరాయిడ్‌పై అవగాహనా కల్పించి ఐయోడిన్ పరీక్షలు రాయవరం ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగినవి. మరియు థైరాయిడ్ రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు.ఆహారం గురుంచి. చెప్పారు. ఐయోడిన్ లోపంవలన పర్యవేక్షణ బుద్ధిమాంద్యంతో పిల్లలు పుట్టడం. వినికిడి శక్తి తగ్గడం ఎముకల పట్టుత్వం తగ్గడం, మింగలేకపోవడం, గొంతు వాపు బరువు పెరగడం. రొమ్ముమరియు పొట్ట రావచ్చుమరియు బరువు పెరగడం జరుగును. ప్రతివారు తప్పనిసరిగా 150 మిల్లి గ్రాముల తీసుకోవాలి. మరియు పాలు, పెరుగు మజ్జిగ, మాంసం ఆకుకూరలు మరియు చేపలు తీసుకోవాలి. ఇంట్లో తప్పనిసరి గా ఐయోడిజెడ్ ఉప్పు తప్పనిసరిగా వాడాలి పిల్లల ఇళ్లలో వాడే ఉప్పును పరీక్ష కోసం పంపారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ ఈఓ వీరన్నారాయణ స్కూల్ ఉపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న ,సాల్మహాన్, రమాదేవి ఆశాలు పాల్గొన్నారు.

సీఎం గారు.. రైతుల గోడు పట్టించుకోండి: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: అప్పుల ఊబిలో చిక్కి శల్యమవుతున్న రైతుల గోడు పట్టించుకోవాలని మాజీ రాజ్యసభ సభ్యులు తులసి రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు విజ్ఞప్తి చేశారు.పులివెందుల నియోజకవర్గం వేంపల్లి లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతులు పండించిన ఏ ఒక్క పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర కూడా రైతుకు లభించడం లేదు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు తెరవలేదన్నారు. రైతు ఏడ్చిన రాజ్యం,ఎద్దు ఈడ్చిన సేద్యం బాగు పడవు అన్న సామెత గుర్తుకు వస్తోందన్నారు. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు తెరిచి మద్దతు ధరకు పంట ఉత్పత్తులను కొనుగోలు చేయాలి. అలాగే అన్న దాత సుఖీ భవ పథకం క్రింద ప్రతి రైతు ఖాతాకు ఈ సంవత్సరం బకాయిలతో కలిపి రూ.40వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

విజయవాడలో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-పులివెందుల: ఈ నెల 19వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాంద్‌బాషా ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి 18వ తేదీ ఒకరోజు ముందుగా బయలుదేరి 19నతేదీ నాటికి విజయవాడ చేరుకోవాలన్నారు. ప్రస్తుతం టెన్త్ పరీక్షలు ప్రారంభమైనందున ఏజెన్సీలను కలువలేకపోతున్నామని, అందుకు కరపత్రాలను పంపుతున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో 86,500 మంది 'పేద, మధ్యతరగతి అట్టడుగు వర్గాలకు చెందిన మహిళా కార్మికులు గత 22 ఏళ్లుగా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలోనే అత్యంత తక్కువ వేతనంతో నెల రోజుల పాటు రోజుకు 8 గంటలు పనిచేస్తే గౌరవ వేతనం 3 వేలు మాత్రమే అందుతుంది. 2019లో వీరికి అప్పటి టిడిపి ప్రభుత్వంలోనే రూ.2000/-ల వేతనం పెంచడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో ఒక్క రూపాయి కూడా వేతనం పెరగలేదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 22 సంవత్సరాలుగా పనిచేస్తున్న వీరిని అర్ధాంతరంగా తొలగిస్తున్నారని వీరికి ఉద్యోగ భద్రతలేదన్నారు. పనిచేసే చోట ప్రమాదం జరిగితే హెల్మార్ట్ లేని పరిస్థితి ఉందన్నారు. 60 ఏళ్లు దాటిన కార్మికులు పనిలేక ఇంటిదగ్గరే అగమ్యగోచరంగా జీవితాలు గడుపుతున్నారన్నారు. కావున సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేయనున్న ఈ ధర్నాను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ప్రశాంతంగా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు

విశాలాంధ్ర- రైల్వేకోడూరు: అన్నమయ్య జిల్లా విద్యాశాఖ అధికారి కె బాలసుబ్రమణ్యం ఆదేశాల మేరకు మండలంలో మండల విద్యాశాఖ అధికారులు ఎ కోదండనాయుడు, డి సుందరంబాబు అధ్వర్యంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.గవర్నమెంట్ హైస్కూల్ ఎ సెంటర్ లో 197 మంది విద్యార్థులకు గాను 195 హాజరయ్యారు.ఇద్దరు గైర్హాజరు,బి సెంటర్ లో 145 మందికి గాను 142 మంది హాజరు, ముగ్గురు గైర్హాజరు, హెచ్ఎంఎం హైస్కూల్ ఎయిడెడ్ స్కూల్ లో 209 మందికి గాను 208 మంది హాజరు,ఒకరు గైర్హాజరు, సెయింట్ మేరీ హైస్కూల్ లో 210 మందికి గాను 209 మంది హాజరు,ఒకరు గైర్హాజరు,బాలికల ఉన్నత పాఠశాలలో 218 మందికి గాను 218 మంది హాజరు అయ్యారు.అనంతరాజుపేట జెడ్పీ హైస్కూల్ లో 149 మందికి గాను 148 మంది హాజరు, ఒకరు గైర్హాజరు అయ్యారని ఎస్ఐ గొందిపల్లి నవీన్ బాబు,రైటర్ పుష్పరాజ్ పాత్రికేయులకు తెలిపారు.అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు పబ్లిక్ పరిక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు పోలీసులు ప్రత్యేక నిఘా ఉండడంతో పబ్లిక్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఎస్ఐ తెలిపారు.

ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు

విశాలాంధ్ర-నందలూరు: మండలంలో సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం ఐదు సెంటర్లలో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. నాగిరెడ్డిపల్లి జెడ్ పి హెచ్ ఎస్ 150 మంది, నందలూరు జడ్పీహెచ్ఎస్ 150 మంది, పాటూరు జడ్పీహెచ్ఎస్ 145 మంది, టంగుటూరు జడ్పీహెచ్ఎస్ 105 మంది, ఆల్విన్ మౌంట్ కార్మెల్ పాఠశాల నందు 123 మంది విద్యార్థులను కేటాయించారు. సోమవారం మొదటి రోజు పరీక్షలకు మొత్తం 673 మంది విద్యార్థులకు గాను నలుగురు విద్యార్థులు గైరు హాజరయ్యారు. మండల విద్యాశాఖ అధికారి ఎల్. నాగయ్య మాట్లాడుతూ చీఫ్, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు వేసవిలో చేపట్టవలసిన చర్యలను తీసుకోవాలని సూచించామని అన్నారు. పరీక్షలు సజావుగా జరగడానికి అన్ని ఏర్పాటు చేశామన్నారు. జిల్లా అబ్జర్వర్ మధుసూదన్ రావు నాగిరెడ్డిపల్లి,పాటూరు, ఆల్విన్ మౌంట్ కార్మెల్ సెంటర్ లను పరిశీలించారు.

ఇన్స్పెక్టర్‌గా శంకర మల్లయ్య బాధ్యతలు

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా జి.శంకర మల్లయ్య భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడుని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఎస్పీ నూతన ఇన్స్పెక్టర్ కి సూచనలు చేశారు. మహిళా సంబంధిత కేసులపై తక్షణమే స్పందించాలి, కేసుల విచారణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలి. మహిళా పోలీస్ స్టేషన్ లో పనిచేసే సిబ్బంది తమ వ్యక్తిగత భద్రత పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

బస్ షెల్టర్ ఏర్పాటును పరిశీలించిన కమీషనర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక బీవీయస్ హాల్ వద్ద వేసవి కాలం దృష్ట్యా నూతన బస్ షెల్టర్ ఏర్పాటుకు స్థలాన్ని మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సంధర్భంగా అంచనాలు తయారు చేయాలని సంబంధించిన ఇంజనీరింగ్ మరియు టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. ప్రస్తుతం వేసవి దృష్ట్యా ఎండలతో ప్రజలు నిలబడే దుకు వీలుగా బస్ షెల్టర్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎస్.దస్తగిరి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగరాజు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చింత కోటమ్మకు ప్రతేక పూజలు

విశాలాంధ్ర- సుండుపల్లి: మండల చిన్నగొల్ల పల్లి, పంచాయతీ లోని పూజారి వాండ్లపల్లిలో వెలసిన చింత కోటమ్మ తల్లికి తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివ ప్రసాద్ నాయుడు ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో పాడి పంట లతో తో అందరూ ఐక్యత బావముతో ఉండాలనీ అమ్మ వారిని వేడుకోవడం జరిగిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బీసీ సాధికార సమితి పాలఏకరి రాజంపేట నియోజకవర్గం కమిటీ సభ్యులు గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, జ్యోతీశ్వర్ నాయుడు, మెరుగు సుదర్శన్ నాయుడు, పూజారి రమణయ్య పూజారి సుబ్బారామయ్య, వెంకటసుబ్బయ్య వెంకటయ్య, ఏరికాల జనార్ధన్ పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ భాస్కర్‌రెడ్డితో ముస్లిం నాయకుల భేటీ

విశాలాంధ్ర-పులివెందుల: సీనియర్ నేత వైయస్ భాస్కర్ రెడ్డితో ఆ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లాహ్ పలువురు ముస్లిం నాయకులు భేటీఅయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాదులోని వైయస్ భాస్కర్‌రెడ్డి స్వగృహంలో వారు కలుసుకుని పలు విషయాలపై చర్చించారు. ఇందులో భాగంగా రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనదని జరుగుతున్న రంజాన్ మాస వేడుకలను పులివెందుల ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలంటూ వైఎస్ భాస్కర్ రెడ్డి ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసినట్లు నూరుల్లా తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర వైసీపీ వాణిజ్య జనరల్ సెక్రటరీ రాయల్ బాబు, సన్‌సార్ అత్తార్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ కార్మికుల విధులు బహిష్కరణ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సోమవారం పనులకు హాజరుకాకుండా కార్మికులు విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ. మస్తాన్సు, నరేష్ కుమార్నా, నాగరాజులు మాట్లాడుతూ మదనపల్లి మున్సిపాలిటీలో 2022 ఫిబ్రవరి రెండో తారీఖున పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు పనిముట్లు ఇస్తామని ఇచ్చి ఇంతవరకు పనిముట్లు ఇవ్వలేదని ఉద్దేశంతో ఈరోజు పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న కార్మికులు విధులు బహిష్కరించడం జరిగిందని తెలిపారు. కమీషనర్ కార్మికుల సమస్యల నాలుగు రోజుల్లో పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ముబారక్, తిరుమలప్ప, పృధ్వీరాజ్, ఇంద్రాణి, గంగులప్పా, నాగరాజు, వంశీ, శంకర ప్రసాద్, శ్రీనివాసులు, వాసు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో పది పరీక్షలు

విశాలాంధ్ర- కలికిరి: కలికిరి మండలం కేంద్రంలో సోమవారం ఎంఈఓ కార్యాలయం నందు ఎంఈఓ ఎస్ కరీముల్లా ,నాగారుజనలు మాట్లాడుతూ సోమవారం కలికిరి జడ్పీ బాలుర పాఠశాల నందు, కలికిరి 2 జెడ్పి జిహెచ్ బాలికల పాఠశాల నందు, మహల్ గ్రామంలో జడ్పీ పాఠశాల నందు ,జరిగిన పరీక్ష పదో తరగతి పరీక్షా కేంద్రాలలో ఎలాంటి ,ఇబ్బందులు లేకుండా విద్యార్థులు ప్రశాంతంగా మొదటి పరీక్షలను రాయడం జరిగినదని అన్నారు, ఈ మూడు సెంటర్లకు సంబంధించి 514 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి ఉండగా 501 మంది విద్యార్థులు హాజరయ్యారని ,13 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు వారు తెలిపారు ,ఈ పరీక్షల కార్యక్రమంలో చీఫ్ మరియు డిపార్ట్మెంట్ అధికారులు ,పోలీసు సిబ్బంది ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణదారులకు అదనపు సాయం

విశాలాంధ్ర- ఒంటిమిట్ట:: గతంలో ప్రభుత్వం నుండి మంజూరై, ఇంకా పూర్తికాని ఇళ్ళకు ప్రభుత్వం నుండి అదనపు సహాయం అందజేస్తునట్లు సంబందిత ఇంఛార్జ్ ఏ ఈ సాయి దీప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒంటిమిట్ట మండలంలో ఈ అదనపు సాయం ద్వారా 260 మందికి లబ్ది చేకురానుంది. వీరిలో ఎస్ సి లు 120, బిసి లు 130, ఎస్ టి లు 10 మంది ఉన్నారు. ఎస్ సి, బిసి లకు 50,000/- ల రూపాయలు, ఎస్ టి లకు 75,000/- రూపాయలు అదనంగా ప్రభుత్వం ద్వారా సహాయం అందనుంది.కావున ఇల్లు ఇంకా పూర్తిగా నిర్మించుకోని లబ్దిదారులు వారి కుల ధృవీకరణ పత్రాన్ని తయారు చేసుకుని వారికి సంబందించిన సచివాలయానికి వెళ్లి ఇంజనీరింగ్ అధికారి ని సంప్రదించాలి అని తెలిపారు.

మెప్మా ఆర్పిల సమస్యలు పరిష్కరించండి



విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరంలోని మెప్మా ఆర్.పి ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలంటూ నగరంలోని మెప్మా ఆర్ పి లు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసుల రెడ్డిని సోమవారం ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా మెప్మాలో పనిచేస్తున్న ఆర్‌పిలు తమ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు రెడ్డి స్పందిస్తూ తన దృష్టికి తీసుకువచ్చిన ఆర్పీల సమస్యలను ఈ వారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్తానని, వాటిని పరిష్కారం అయ్యేలా తన వంతు కృషి చేస్తానన్నారు.

గర్బస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలనా కార్యక్రమం

విశాలాంధ్ర:-కడప : స్థానిక రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము లోని థామస్ మన్రో మీటింగ్ హాలులో రెవెన్యూ డివిజనల్ అధికారి పి. జాన్ ఇర్విన్ అధ్యక్షతన (గర్భస్థ శిశు నిర్ధారణ పరీక్షల నిర్మూలన)పై సమావేశం జరిగింది. ఈ సమావేశము నందు ఆడపిల్లల శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, లింగ వివక్షతను చూపే వారిపై కేసులు నమోదు చేయాలని, బాలల లింగ నిష్పత్తిని గమనిస్తే బాలురతో పోలిస్తే బాలికల శాతం చాలా తక్కువగా ఉందన్నారు. ఈ అసమానతను తొలగించి సమాజంలో ఆడపిల్లల శాతాన్ని పెంచాలన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలకు చట్టపరమైన శిక్ష కూడా విధించడం జరుగుతుందన్నారు. స్కానింగ్ సెంటర్ లలోనూ, ఆస్పత్రుల్లోనూ లింగ నిర్ధారణ, బ్రూణ హత్యలు చేయడం, ఆడపిల్ల వద్దంటూ కుటుంబంలో ఎవరైనా వేదింపులకు గురి చేస్తున్నట్టు సంపూర్ణ ఆధారాలతో తమకు తెలియజేయవచ్చు అన్నారు. లింగ వివక్ష జరుగుతుందని బాధితురాలు కానీ, కుటుంబ సభ్యులు కానీ ఆధారాలతో తమ దృష్టికి తీసుకువస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. లింగ వివక్షత పై వ్యతిరేకిస్తూ ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేసే వారికి పిసి పిఎన్ డిటి కమిటీ అండగా ఉంటుందన్నారు. లింగ నిర్ధారణకు పాల్పడే స్కానింగ్ సెంటర్లు వైద్యులపై చట్టపరమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి, కఠినమైన శిక్షణ అమలు చేయాలన్నారు. ఎక్కడైనా ఎవరైనా లింగ నిర్ధారణకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. డివిజనల్ పరిధిలో అధికారులు, ఎన్జీవోలు ప్రజలు అందరినీ భాగస్వామ్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరగకుండా ఆపాలని అందుకోసం ప్రజల్లో విస్తృత ప్రచారం అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా అంగన్వాడి వర్కర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు మహిళా సంరక్షణ కార్యదర్శులకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలని డివిజనల్ అధికారి జాన్ ఇర్విన్ చెప్పారు పిసి పిఎన్డీటీ నోడల్ అధికారి డాక్టర్ ఉమామహేశ్వర కుమార్ సంబంధిత అధికారులతో సబ్ డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రోప్రైట్ అథారిటీ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి ఆదేశాల ప్రకారము ఆర్.ఎం.పి. (ఆర్ ఎం పి) లకు విధి విధానములపై సమావేశము నిర్వహించడం జరిగినదని చెప్పారు. ఆర్ ఎం పి లు అబార్షన్స్ చేయకూడదని అలా చేసిన ఎడల చట్ట ప్రకారము చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశము నందు డాక్టర్ రబ్బాని రిమ్స్ గైనకాలజిస్ట్, బి. రామకృష్ణ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కడప, టి. మోహనకృష్ణ లీగల్ ఎక్స్పెర్ట్ కేటగిరి కడప, డాక్టర్ డేవిడ్ చక్రవర్తి అసిస్టెంట్ ప్రొఫెసర్ రేడియాల జిస్ట్, జిజిహెచ్ కడప, డాక్టర్ బాలకృష్ణ పీడియాట్రిషన్ జిజిహెచ్ కడప, డి. భారతి డెమో, ఎన్జీవోలు, డెమో సిబ్బంది మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్స్ హాజరైనారు.

దివ్యాంగులకు వసతిగృహం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-రాయచోటి: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో దివ్యాంగులకు వసతి గృహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు రంగారెడ్డి కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో దివ్యాంగులు వారి సమస్యలు జిల్లా అధికారులకు తెలియజేయడానికి రావడం జరుగుతుందని, అయితే దివ్యాంగులు తిరిగి తమ స్వగృహాలకు వెళ్లడానికి చీకటి కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున జిల్లా కేంద్రానికి వచ్చే వికలాంగులకు వసతిగృహం కల్పిస్తే అక్కడ ఉండి మరుసటి రోజు వెళ్లేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ ను కోరారు.

ఎం డి హెచ్ నవీద్ నుంచి ప్రాణహాని :అమీన్ ఆసిఫ్

విశాలాంధ్ర - కడప కార్పొరేషన్: ఎండిహెచ్ టీవీఎస్ షోరూం అధినేత నుంచి తమకు ప్రాణహాని ఉందని అమీన్,ఆసిఫ్ లు పేర్కొన్నారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము రాయచోటి మోటార్ వెహికల్ షోరూమ్ నందు పనిచేస్తున్నామని తెలిపారు. తమపై అవినీతి ఆరోపణలు చేసి డాక్యుమెంట్లు, చెక్కులు తీసుకున్నారని తెలిపారు. ఈ విషయం తెలిసి తమతల్లి మరణించిందని ఆవేదన వ్యక్తపరిచారు. గత మూడు నెలల నుంచి వేధింపులు ఎక్కువయ్యాయి బెదిరింపులకు పాల్పడుతున్నాడని తెలిపారు. ఇప్పటికే చెక్ బౌన్స్ కేసు పెట్టి వేధిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటిలో ఆడవారిపై కూడా కేసులు వేసి వేధిస్తామని వారు వాపోయారు తాము ఇతరుల నుంచి 30 లక్షల రూపాయలను తెలిపారు దానిని అడిగినందుకు తమపై కేసులు పెడుతున్నారని తెలిపారు అంతేకాక తమపై దాడికి ప్రాణహానికి కూడా దయవుంచి మాకు రక్షణ కల్పించాలని అధికారులను ప్రజలను కోరుతున్నారు.

అగ్నివీర్ ఆర్మీ రిక్రూట్మెంట్ దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర- కడప కలెక్టరేట్: గుంటూరులోని ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ 2025-26 అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ కోసం ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల అభ్యర్థుల కోసం రిజిస్ట్రేషన్ ప్రారంభించినట్లు గుంటూరులోని గుంటూరు ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం వారు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో భాగంగా వివిధ కేటగిరీలలో అగ్నివీర్‌ల యొక్క నియామకం కోసం రిజిస్ట్రేషన్‌ను www.joinindianarmy.nic. in ద్వారా చేయవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ చివరి తేదీ 10 ఏప్రిల్ 2025 గా నిర్ణయించడమైనది. కాగా ప్రస్తుతం ఒక అభ్యర్థి అగ్నివీర్‌లో రెండు వేర్వేరు కేటగిరీలకు కూడా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (%జజుజు%) ను.. మొదటి సారిగా తెలుగుతో సహా 13 వేర్వేరు భాషలలో నిర్వహించబడుతోంది.సర్టిఫికేట్ హోల్డర్లు మరియు అన్ని కేటగిరీలకు మెరిటోరియస్ క్రీడాకారులకు మరియు అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీకి డిప్లొమా అర్హత సాధించిన అభ్యర్థులకు బోనస్ మార్కులు కూడా ఇవ్వబడతాయన్నారు. గుంటూరు, కర్నూలు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, అనంతపురం, వైఎస్ఆర్ కడప, ప్రకాశం, చిత్తూరు, బాపట్ల, పల్నాడు, నంద్యాల, తిరుపతి, అన్నమయ్య మరియు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లాలకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులందరూ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్ అసిస్టెంట్, అగ్నివీర్ టెక్నికల్/అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఆటోమేటెడ్ విధానంలో పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, అగ్నివీర్‌గా సైన్యంలో చేరేందుకు నిర్వహిస్తున్న రిక్రూట్‌మెంట్ కోసం ఎక్కడా ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదని అభ్యర్థులు గుర్తించుకోవాలని గుంటూరు ఆర్మీ రిక్రూట్మెంట్ కార్యాలయం వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పరీక్షా కేంద్రాలో వద్ద మంచి నీరు ఏర్పాటు

విశాలాంధ్ర -ముద్దనూరు: పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థుల కొరకు జమ్మలమడుగు రోటరీ క్లబ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో కూలింగ్ వాటర్ విద్యా శాఖాధికారి యమ్.నాగేశ్వర్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఏ.ఓ. వెంకట క్రిష్ణారెడ్డితెలిపారు. విద్యా శాఖాధికారి ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు చల్లటి మంచి నీరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం చాలా మంచి పని అన్నారు. ప్రతి విద్యార్థి నీటిని వృధా చేయకుండా చల్ల నీరు త్రాగి సద్వినియోగం చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో పరీక్షా కేంద్రం ముఖ్య అధికారి పి.క్రిష్ణారెడ్డి, లింగయ్య, రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ కుండా భాస్కర్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరికలు సరే...చర్యలేవీ?

హైస్కూల్ ప్రవేశం ద్వారం వద్ద ఇబ్బడి ముబ్బడిగా చెత్త కుప్పలు

విశాలాంధ్ర-గాలివీడు: హైస్కూల్ వద్ద చెత్తా చెదారం వేస్తే రూ.1000 జరిమానా విధిస్తామని హెచ్చరికలు జారీ చేస్తూ పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు దిష్టిబొమ్మను తలపిస్తోంది. మండలకేంద్రంలోని నిత్యం విద్యార్థులతో రద్దీగా ఉండే స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రవేశ ద్వారం ఇప్పుడు డంపింగ్ యార్డును తలపిస్తోంది. కనీసం ఆ పాఠశాలలో చదువుతున్నది తమ పిల్లలేనన్న విచక్షణ మరచిన చుట్టుప్రక్కల వాళ్ళు తమ నివాసాల్లోని చెత్తాచెదారం,దుకాణాల నుండి వెలువడే వ్యర్థాలు ఇబ్బడి ముబ్బడిగా తెచ్చి పాఠశాల ముందు పడవేస్తున్నారు.అధికారులు కేవలం హెచ్చరిక బోర్డులకే పరిమితం కాకుండా ఆప్రాంతంలో నిఘా ఉంచి చెత్త వేస్తున్న వారు ఒకరిద్దరిపై జరిమాన విధిస్తే పరిస్థితి వేరేలా ఉండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.కానీ అధికారులు తీరు ప్రకటనలకు పరిమితవుతున్నారే తప్ప చర్యలకు ఉపక్రమించలేదన్న చులకన భావనతో చుట్టుపక్కల స్థానికులు చెత్తాచెదారం వెయ్యడంలో పోటీపడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.పదవతరగతి పరీక్షా కేంద్రాల్లో హైస్కూల్ కూడా ఒక్కటి కావడంతో పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఈ దుర్వాసన బెడద తప్పడం లేదు.విద్యార్థులు ఇన్ని అవస్థలు పడుతున్నా కనీసం ప్రధానోపాధ్యాలు గానీ ఉపాధ్యాయులు గానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడం పలు విమర్శలకు తావిస్తోంది.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పారిశుద్ధ్యంపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

గురుకులంలో చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-పులివెందుల: తొండూరులో అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు తాగునీటితో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఎస్సై ఆధ్వర్యంలో ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు. అలాగే పదో తరగతి పరీక్షలు కూడా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఏ ఒక్కరు మంచినీటి కోసం ఇబ్బంది పడకుండా చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రజల దాహార్తిని తీర్చడం కోసం ఏర్పాటు చేసిన ఎస్ ఐ పెద్ద ఓబన్న సేవల పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు హర్షం వ్యక్తం చేశారు

విలువలతో కూడిన విద్య ఎంతో అవసరం

విశాలాంధ్ర-వేంపల్లి: విలువలతో కూడిన విద్య నేటి సమాజాని కిఎంతో అవసరం అని మహిళా ఎంట్రప్రి న్యూర్స్ రమీజా , సుస్మా లు పేర్కొ న్నారు. వేంపల్లిలోని అక్షర బాలికల జూనియర్ కళాశాల నందుసోమవారం నిర్వహించిన సీనియర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి వారు అథిదులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలు తమ కాళ్ల మీద నిలబడటానికి అవసరం అయిన క్రమశిక్షణ తో విద్య ను అందిస్తున్న అక్షర కళాశాల యాజమాన్యాన్ని వారు అభినందించారు. వారు మాట్లాడుతూ బాలికలకు ప్రత్యేకం గా కళాశాల ను స్థాపించి గ్రామీణ ప్రాంత విద్యార్థినీలకు ఎంతో ఉపయోగకరం గా ఉందన్నారు. అక్షర కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయభారతి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యతో పాటు పోటీ పరీక్షలకు కూడా తర్ఫీదును ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ స్కాలర్‌షిప్ లతో పాటు ప్రైవేట్ స్కాలర్‌షిప్ లను అత్యధికంగా సాదించి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజు భారం పడకుండా తాము సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. చదువులతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అత్యధిక పథకాలు సాధించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. కాగా పలువురు విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పరీక్షల అనంతరం జరుగుతున్న ఈ కార్యక్రమం లో ప్రతి విద్యార్థి సంతోషంతో గడిపారు. తెలుగు, హింది పాటలకు విద్యార్థినీల నృత్య ప్రదర్శనలు అలరిం చాయి. ఈ కార్యక్రమం లో అక్షర అధ్యాపకులు విజయ్ కుమార్ రెడ్డి, సుబహాన్ , ప్రదీప్ కుమార్, షాహీదా బేగం, ప్రమీల, అరిఫా, శివకేశరి పాల్గొన్నారు

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మలమడుగు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రాన్ని ప్రారంభించినట్లు జమ్మలమడుగు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏపీసీఎన్ఈ పద్ధతిలో పండించిన పంటలను జమ్మలమడుగు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ప్రతి సోమవారం స్టాళ్లను ఏర్పాటు చేయాలని డిపిఎం ఆదేశాల మేరకు జే-స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను అందించేందుకు ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో పండించిన పంటలను స్టాల్ లో పెట్టి అమ్మడం జరుగుతుందని తెలిపారు. ఈ కూరగాయలు,ఆకుకూరలు జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువు, పెద్దదండ్లూరు, సిరిగే పల్లె, సున్నపురాళ్లపల్లె మరియు ఎస్.ఉప్పలపాడు గ్రామాల్లో పండించడం జరిగిందన్నారు. వీటిని ప్రతి సోమవారం రైతులు తీసుకొని వచ్చి జమ్మలమడుగు పట్టణంలో విక్రయించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జిలు, ఐసిఆర్పి లు మరియు ప్రజలు పాల్గొన్నారు.

జనసేన పార్టీకి సరైన గుర్తింపు ఇవ్వాలి

విశాలాంధ్ర- పీలేరు: తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు గడుస్తున్నా, జనసేనకు సరైన గుర్తింపు లేకపోవడంపై పవన్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంలో జనసేన భాగస్వామ్యమా, లేక ప్రతిపక్షమా అనే సందేహాలు పార్టీ కార్యకర్తల్లో నెలకొన్నాయని ఆయన అన్నారు. కూటమిలో భాగస్వామ్య పార్టీగా ఉన్నా, జనసేనను పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు.ప్రభుత్వ పనులు, కాంట్రాక్టులు, సీసీ రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన కార్యకర్తలకు సమాచారం ఇవ్వడం లేదని పవన్ కుమార్ తెలిపారు.ఈ విషయాలపై ప్రభుత్వ అధికారులు కూడా స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తోందని ఆయన అన్నారు. కూటమిలో భాగమైన జనసేనకు సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని పవన్ కుమార్ డిమాండ్ చేశారు.అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన కార్యకర్తలకు అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు.స్థానిక శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్పందించి, జనసేనకు తగిన గుర్తింపు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అధికారులకు, టీడీపీ నాయకులకు జనసేన నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు.

నిధులు దుర్వినియోగం ఫిర్యాదుపై వివరణ ఇవ్వండి

ఏపిఎం ను కోరిన సిపిఐ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి టిఎల్ వెంకటేష్

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలం ముడుపుల వేముల గ్రామపంచాయతీ విద్యానగర్ ఎస్సీ కాలనీలో సరస్వతీ మహిళా సంఘం సంబంధించిన గ్రూపులో 10 లక్షల రూపాయల అవకతవకలు జరిగాయని ఆ మహిళా సంఘం వారు జిల్లా ఎస్పీ గారిని కలిసి విన్నవించుకున్నారని ఇందులో సంఘమిత్ర, గ్రూప్ లీడర్ హస్తం ఉందని వారు అధికారులకు తెలియజేసిన నేపథ్యంలో ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి నష్టపోయిన దళితులకు న్యాయం చేయాలని ఈరోజు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ పీలేరు మండల ఏపీఎం జోహార్ భాష ని కలిసి వివరణ ఇవ్వాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ విషయంపై ఏపీఎం జోహార్ భాష వివరణ ఇస్తూ సరస్వతి మహిళా సంఘం 11,9,2023 న బ్యాంకు నుంచి 15 లక్షలు లోను తీసుకున్నారని క్రమం తప్పకుండా కడుతూ కొన్ని నెలలు కట్టలేనిది వాస్తవమేనని కానీ వారు లోన్ తీసుకొని 17 నెలలు కావస్తున్నా ఇప్పటి బ్యాంక్ స్టేట్మెంట్ ప్రకారం 15 నెలలు కట్టారని ఇంక మిగిలినది 2 నెలలు మాత్రమేనని ఈ విషయం జిల్లా అధికారులకు తెలియజేశామని , ఇక్కడ ఎవరికీ అన్యాయం చేయమని అందరికీ న్యాయం చేస్తామని ఆయన అన్నారు

మిట్స్ లో విద్యార్థులకు పేరెంట్స్ మీట్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలోని మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె నందు ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులకు పేరెంట్స్ మీట్ ను ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో చదివే విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొ న్నారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. రామనాథన్ మాట్లాడుతూ కళాశాలలో చదివే తమ విద్యార్థులు కళాశాలకు క్రమంగా హాజరు అవుతున్నారా, పరీక్షలో వారి పనితీరు ఎలావుందీ అనే విషయాన్నీ కనీసం నెలకు ఒకసారి అయిన కళాశాల కు వచ్చి తెలుసుకోవాలని అన్నారు. కళాశాల నందు విద్యార్థులకు కావలసిన సదుపాయాలు అన్ని ఉన్నాయని, విద్యార్థులు సకాలంలో వాటిని ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎడ్యుకేషన్ పై ఆసక్తితో చదవాలని అన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలపై ఉన్న మమకారం తో పాటు వారిని సరైన బాటలో నడిచేలా చూసుకోవాలని అన్నారు. చెడు వ్యసనాలకు బానిసై ఎంతో మంది వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. కొందరైతే దీనికి కారణం లక్ష్య సాధనలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి కనీసం చేయాల్సిన పనచికూడా చేయరు. లక్ష్యం గురించి ఆలోచించేవారు అవరోధాల దాటుకుంటూ, లక్ష్య సాధనకు అనువైన మార్గం గురించి శోధించాలి అని, తల్లిదండ్రుల ప్రోత్సాహం తో విజయం వైపు సాగాలని అన్నారు. ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైన లొంగిపోకూడదు, కుంగిపోకూడదు అని, ఆత్మవిశ్వాసంతో అవరోధాలపై ఆధిపత్యం సాధించగలిగితే విజయం తథ్యం అని అన్నారు. మీ చదువులకు మీ తల్లిదండ్రులు ఎంత కష్టపడుతున్నారో మీరు దృష్టిలో ఉంచుకొని విజయం వైపే వెళ్లాలని అన్నారు. కార్యక్రమం లో కళాశాల విభాగాధిపతులు, కోఆర్డినేటర్స్ డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ సుబ్బారావు, విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొదలైన పది పరీక్షలు

విశాలాంధ్ర- పీలేరు: 2024-25 విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా మొదలయ్యాయి. పీలేరు మండల పరిధిలో ఒక్క ప్రభుత్వ ఉన్నత పాఠశాల, 14 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, నాలుగు గురుకుల విద్యాలయాలు, 11 ప్రైవేట్ పాఠశాలలకు చెందిన 10వ తరగతి విద్యార్థుల కోసం 9 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో ఏడు పరీక్షా కేంద్రాలు పీలేరు పట్టణంలో ఏర్పాటు చేయగా మరో రెండు పరీక్ష కేంద్రాలు మండల పరిధిలోని తలుపుల, రేగళ్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు. పీలేరు పట్టణంలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో రెండు పరీక్షా కేంద్రాలను ప్రైవేటు విద్యా సంస్థల్లో నిర్వహిస్తున్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు చెందిన మొత్తం 1509 మంది విద్యార్థులకు గాను 1500 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. మొదటి రోజు పరీక్షకు 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు చేపట్టారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద స్థానిక సీఐ యుగంధర్ 144 సెక్షన్ విధించి, పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు.

ప్రశాంతంగా మొదటిరోజు పది పరీక్షలు

తనిఖీ నిర్వహించిన డిప్యూటీ డీఈఓ శివ ప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు:మొదటి రోజు పదవతరగతి తెలుగు పరీక్ష ప్రశాంతంగా ముగిసింది.మండలకేంద్రంలోని మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 540 మంది విద్యార్థులకు గాను 5 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ1 చక్రేనాయక్ పేర్కొన్నారు.అందులో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల,ఉర్దూ పాఠశాలల్లో ఇద్దరు చొప్పున,బాలికోన్న పాఠశాలలో ఒక్కరు గైర్హాజరైనట్లు తెలిపారు. ఇదిలా ఉండగా పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించేందుకు గాను అన్నమయ్య జిల్లా రాయచోటి డిప్యూటీ డీఈఓ శివ ప్రకాష్ రెడ్డి పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎస్సై రామకృష్ణ పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే :తులసిరెడ్డి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్: వైకాపా, టిడిపి కూటమి దొందూ దొందే అని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు.సోమవారం రాయచోటి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాపా , టిడిపి కూటమి రాష్ట్రానికి రాహు కేతువులు గా ధాపురించాయని,జగన్ అరచేతిలో వైకుంఠం చూపిస్తే చంద్రబాబు కైలాసం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్ర పరిస్థితి పెనం మీద నుండి నిప్పుల పొయ్యిలో పడ్డట్టు తయారైందని అన్నారు.వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, ఆటవిక,మద్య,జూద, డ్రగ్, గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా తయారు చేసిందన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం లో అంతకంటే అధ్వాన్నంగా తయారైంది అన్నారు. మండలానికి 4 మద్యం షాపులు,40 బెల్టు షాపులు అన్నట్లు అయింది.పాఠశాలల్లో డ్రగ్, గంజాయి సంస్కృతీ ప్రవేశించింది.కోడలికి బుద్ధి చెప్పి అత్త తెడ్డు నాకింది అన్నట్లు గత ప్రభుత్వం చేసిన దానికంటే ఎక్కువగా అప్పులు చేస్తున్నదన్నారు.విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో రు 15485 కోట్ల అదనపు భారం విద్యుత్ వినియోగదారుల పై మోపింది.సూపర్ సిక్స్ హామీల అమలు లో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది అని తులసి రెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు.మీడియా సమావేశంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి అల్లా బకష్,మదనపల్లి సీనియర్ కాంగ్రెస్ నేత రెడ్డి సాహెబ్,రేణిగుంట సీనియర్ కాంగ్రెస్ నేత చిరంజీవి,రాయచోటి సీనియర్ కాంగ్రెస్ నేత గౌస్,మైనారిటీ సెల్ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అలీ,రాయచోటి పట్టణ అధ్యక్షుడు దాదా సర్దార్,వీరబల్లి మండల శాఖ అధ్యక్షుడు జనార్ధన్,చెన్న కృష్ణ,రఫీ,ఖదీర్, రెడ్డెయ్య రాజు,ఇర్ఫాన్ ,మహమ్మద్ అలీ,సాధిక్,అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,నాగరాజు, వినయ్ తదితరులు ఉన్నారు.

జనసేన పార్టీలోకి రేషన్ డీలర్ నరసారెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : పట్టణ పరిధిలోని రాణివ్వనం ఇరవైవ వార్డులో వున్న సీనియర్ రేషన్ డీలర్ నరసారెడ్డి జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ కో ఆర్డినేటర్ డేరంగుల జగదీష్ సమక్షంలోపార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా నరసారెడ్డి మాట్లాడుతు జనసేన పార్టీ సిద్ధాంతాలు తనకు ఎంతో ఇష్టమని పవన్ కళ్యాణ్ నాయకత్వమ్పొరా సరఫ రాలా శాఖమంత్రి నాదెళ్ల మనోహర్ మార్గదర్శకత్వంలో పౌరసరఫరాల వ్యవస్థ స మార్ధవం తంగాలు అమలవు తొంధానే నమ్మకముతో జనసేన పార్టీలో చేరినట్లు తెలియచేశారు

కౌలు రైతుల రక్షణ -సంక్షేమం కోసం నూతన సమగ్ర చట్టాన్ని తీసుకురావాలి

ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కడప జిల్లా సమితి

విశాలాంధ్ర-కడప: ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించవలెనని మార్చి -17 - 2025న జిల్లా కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదుల నోడల్ అధికారి జిల్లా పరిషత్ సీఈవో ఓబులమ్మ కి వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కౌలు రైతు సంఘం కడప జిల్లా సమితి నాయకులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం(ఏఐకేఎస్) వైయస్సార్ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, కౌలు రైతు సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై . వి. సుదర్శన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్. శంకర్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు టి. మనోహర్ రెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈ . బాల చంద్రయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రొఫెసర్ రాధాకృష్ణ కమిటీ 32 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని తెలియజేయడం జరిగిందని , ఇంకా అంతకుమించి పెద్ద సంఖ్యలో ఉన్నారని, రాయలసీమ ప్రాంతంలో 60 శాతం, ఉత్తరాంధ్ర 70%, మద్యాంధ్ర 80 - 90 శాతం ఉన్నారని, వ్యవసాయం మనుగడ సాగించాలంటే గ్రామసభలు నిర్వహించి కౌలుదారులందరికీ భూ యజమాని తో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం క్రింద 20 వేల రూపాయలను ఇవ్వాలని, కౌలు రైతులు సాగు చేస్తున్న పంటలకు ఉచిత పంటల బీమా వర్తింపజేసి, ప్రభుత్వమే ప్రీమియం మొత్తాన్ని చెల్లించాలని, ఒక సెంటు కూడా భూమిలేని కౌలు రైతులు ఎనిమిది లక్షల మంది ఉన్నారని, వారికి ఒక్కొక్కరికి హెక్టారు భూమిని ప్రభుత్వం ఇవ్వాలని, ప్రకృతి విపత్తుల వలన, చీడ, పీడల వలన పంటలు దెబ్బతిన్నప్పుడు బీమా పరిహారాలు, ఇన్పుట్ సబ్సిడీ కౌలు రైతులకే ఇవ్వాలని, రెండు లక్షల వరకు రుణాలను బ్యాంకులు ఎటువంటి షరతులు లేకుండా కౌలు రైతులకు ఇవ్వాలని, దేవాదాయ, ధర్మాదాయ భూములను సాగు చేస్తున్న వ్యవసాయ, ఉద్యానవన రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ప్రతి పథకాన్ని ఇవ్వాలని, కౌలు రైతులు పండిస్తున్న పంటలను ఈ క్రాప్ నందు నమోదు చేసి, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకునే సౌకర్యం కల్పించాలని, ఈ విధంగా కౌలు రైతు సంఘం చేస్తున్న డిమాండ్లను నెరవేర్చుటకు ప్రభుత్వం వెంటనే చర్యలను చేపట్టవలనని లేనిపక్షంలో కౌలు రైతు సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను, ఆందోళనలను ఉధృతం చేస్తామని మాట్లాడడం జరిగింది.

దివ్యాంగులకు వసతిగృహం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - రాయచోటి రూరల్: అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో దివ్యాంగులకు వసతి గృహం ఏర్పాటు చేయాలని రాష్ట్ర వికలాంగుల సంఘం అధ్యక్షుడు రంగారెడ్డి కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి దివ్యాంగులు వారి సమస్యలు జిల్లా అధికారులకు తెలియజేయడానికి రావడం జరుగుతుందని అయితే దివ్యాంగులు తిరిగి తమ స్వగృహాలకు వెళ్లడానికి చీకటి కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కావున జిల్లా కేంద్రానికి వచ్చే వికలాంగులకు వసతిగృహం కల్పిస్తే అక్కడ ఉండి మరుసటి రోజు వెళ్లేందుకు ఆస్కారం ఉంటుందని కలెక్టర్ ను కోరారు అలాగే సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి ఒక్కరికి ఫ్రీ బస్ పాస్ సౌకర్యం కల్పించాలని వికలాంగులకు ఇళ్ల స్థలాలు పక్కా గృహాలు మంజూరు చేయాలని కోరారు దివ్యాంగులకు వడ్డీ లేని బ్యాంకు రుణాలు అందించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు

జాతీయ నులిపురుగుల దినోత్సవం వ్యాల్యుదేషన్

విశాలాంధ్ర-బద్వేలు: బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని ఉన్నత పాఠశాల సాధన స్కూల్ అంగన్వాడి సెంటర్ సోమవారం సందర్శించి ఫిబ్రవరి 10వ తారీఖు జరిగినటువంటి జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా సంవత్సరం నుండి 19 సంవత్సరాల అందరికి కూడా జాతీయ నుండు పురుగులో భాగంగా ఆల్బెండజోళ్ళు మాత్రలు వాడకం పర్యవేక్షించడమైనది, ఇందులో భాగంగా ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్స్ ఇంట్రాక్షన్ అయ్యి ఈ నులిపురుగులు నివారణ కోసము మ్రింగి దించే ఆల్బెండజోల్ టాబ్లెట్ ఏ విధంగా వాడేది మరి దీని యొక్క దుష్పారిణామాలు ఏమన్నా ఉన్నాయని సూపర్వైజర్ చేయడమైనది, ఈ కార్యక్రమంలో డాక్టర్ పి రమేష్ బాబు ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆర్ బి ఎస్ కే మరియు నవీన్ కుమార్ ప్రోగ్రాం మేనేజర్ ఆర్ బి ఎస్ కు రామ్మూర్తి సోషల్ వర్కర్ అండ్ సునీల్ ఎవిడెన్స్ యాక్షన్ టీం హెల్త్ ఎడ్యుకేటర్ బి వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ బి శివరాం రెడ్డి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

సమిష్టిగా మతోన్మాదాన్ని రూపుమాపుదాం

డిసిసి మైనార్టీ అధ్యక్షుడు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్

విశాలాంధ్ర-రాయచోటి రూరల్ : మతవిద్వేషాలు రెచ్చగొట్టడానికి కొన్ని మతోన్మాద రాజకీయ శక్తులు ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటాయని, ఇందు కోసం రకరకాల కుట్రలు జరుగుతుంటాయని మాజీ డిసిసి మైనార్టీ అధ్యక్షులు ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. సోమవారం తమ చాంబర్లో విలేకరులతో మాట్లాడుతూ మతం పేరుతో రెచ్చగొడితే ఎవరూ రెచ్చిపోకూడదని సమిష్టిగా సమర్థవంతంగా మతోన్మాదాన్ని రూపుమాపాలని,తరిమి కొట్టలని ఆయన చెప్పారు.హిందూ, ముస్లిం, క్రిస్టియన్లు సోదర భావంతో సహజీవనం సాగిస్తున్న తరుణంలో, రాయచోటి పట్టణంలో కొన్ని దుష్ట శక్తులు చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. అటువంటి ప్రయత్నాలకు సమర్థవంతంగా తిప్పికొట్టాలన్నారు.ఇస్లాం మతం ఎప్పుడు శాంతిని కోరుకుంటుందని ఆయన చెప్పారు. కొన్ని దుష్టశక్తులు ఇస్లాం మతాన్ని కించపరిచేలా వ్యవహరించడం బాధాకరమన్నారు.మత కలహాలతో.. హిందూ ముస్లిం ఎవరికీ లాభం లేదన్నారు. కేవలం మతతత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు నడిపే వారికి తప్ప .సాధారణంగా హిందూ ముస్లింల మధ్య జరిగే గొడవలకు వ్యక్తిగత వైరాలు కారణం కావు అని చెప్పారు. ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకొని ముందుకు సాగాలన్నారు.

పుట్టా సుధాకర్ యాదవ్ చిత్రపటానికి పాలాభిషేకం

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధి లోని తోపుడుబండ్ల కు మార్కెట్ గేటును మార్చి 1తేదీ నుంచి రద్దు చేయడం పట్ల సోమవారం రాయల్ కూడలి వద్ద టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు యాపరాల లక్ష్మీనారాయణ మరియు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ యాపరాల చిన్న ఆధ్వర్యంలో తోపుడు బండ్ల వ్యాపారులు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ కి పాలాభిషేకం నిర్వహించారు. భానుసంచ కాల్చి, కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బండి బుజ్జి, బురుగోళ్ల చిన్న తుపాకుల రమణ బండి అమర్నాథ్ , శివ సారధి, రామిశెట్టి కిరణ్, మరియు కొంతమంది యువకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు సొంతింటి కల నెరవేర్చడమే చంద్రబాబు లక్ష్యం

విశాలాంధ్ర - జమ్మలమడుగు : పేద మధ్యతరగతి ప్రజలకు సొంతింటి కలను నెరవేర్చడమే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 -2024 సంవత్సరంలో ఇల్లు నిర్మాణాలకు ఎస్టీలకు 75 వేల రూపాయలు, ఎస్సీ, బిసి కులాలకు 50 వేల రూపాయలను కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇల్లు నిర్మాణం వివిధ దశల్లో ఆగిపోయిన ఇళ్లను పూర్తి చేయాలన్న సంకల్పంతో కూటమి ప్రభుత్వం ఆర్థిక సాయాన్ని అందిస్తుందన్నారు. కావున గృహ నిర్మాణ లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శాస్త్ర సాంకేతిక రంగాలకు అనుకూలంగా విద్యార్థులు చదవాలి

విశాలాంధ్ర-రాయచోటి: ప్రస్తుత సమాజంలో విద్యా ర్థులు శాస్త్ర సాంకేతిక రంగాలకు అనుగుణంగా విద్యను అభ్యసించాలని రిసోర్స్ పర్సన్ డాక్టర్ టి.అమర్నాథరెడ్డి కోరారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం సెమీ కండక్టర్స్ అంశంపై అతిథి ఉపన్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థుల దృక్పథంలో మార్పు రావాలని, శాస్త్ర సాంకేతిక రంగంలో వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలన్నారు. కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని సబ్జెక్టుల యందు కఠినమైన పాఠ్యాంశాలను, అపార బోధన రంగం, పరిశ్రమలలో అనుభవం ఉన్న అధ్యాపకులచే కళాశాలలో గెస్ట్ లెక్చర్ కార్యక్రమాల ద్వారా సులువుగా అర్థమయ్యే రీతిలో డిజిటల్ విధానం ద్వారా అందించే బోధన సౌకర్యాలను విద్యార్థిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం రిసోర్స్ పర్సన్ డాక్టర్ టి.అమర్నాథ్ రెడ్డిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.బాలాజీ, సైన్స్ అండ్ హ్యుమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.నాగేంద్ర, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆధ్వర్యంలో మహిళలకు టైలరింగ్ శిక్షణ

విశాలాంధ్ర - ఖాజీపేట: రాష్ట్రంలో మహిళల సంక్షేమం కొరకు ప్రభుత్వం బీసీ, కాపు, ఈబిసి, కమ్మ, రెడ్డి ఆర్యవైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కుటుంబాలకు చెందిన మహిళలకు సంబంధించి ఆయా కార్పొరేషన్ల ద్వారా టైలరింగ్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వయసు కలిగి తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ మరియు ఆధార్ కార్డు ఉండి అర్హతకలిగిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకునేటప్పుడు 45 రోజులు పాటు 8 గంటలు 60 రోజులు అయితే 6 గంటలు, 90 రోజులు అయితే 4గంటలు శిక్షణ కాలాన్ని ఎంపిక చేసుకొనవలెనని ఎంపిక చేయబడిన లబ్ధిదారులలో 75% పైగా హాజరు కలిగి పూర్తిస్థాయి శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్ మరియు కుట్టు మిషన్ ఉచితంగా అందజేయబడునని ఆసక్తి కలిగిన మహిళలు స్థానిక సచివాలయంలో వెల్ఫేర్ అసిస్టెంట్ ను సంప్రదించి దరఖాస్తు చేసుకొనవలసినదిగా స్థానిక ఎంపీడీఓ కోరారు.

అక్రమ చెర నుంచి రోడ్డును విడిపించండి

ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరే షన్: శివానందపురం ప్రాంత వాసులు సుమారు నాలుగు సంవత్సరాల నుండి రోడ్డు కోసం, అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగారని, నేటికి కూడా ఆ సమస్య పరిష్కారం కాలేదని ప్రతి మూడు నెలలకు, ఆరు నెలలకు ఒకసారి ఆక్రమించాలని ప్రయత్నించటం జరుగుతుందని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రోడ్డుకు శాశ్వత పరిష్కారాన్ని చూపి సిమెంట్ రోడ్డులో వేయాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోరారు.సోమవారం మున్సిపల్ కార్యాలయం నందు డిప్యూటీ కమిషనర్‌కు ఆ ప్రాంత వాసులతో తరలివచ్చి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయిందని, అధికార అండతో కనపడిన ప్రతి స్థలాన్ని ఆక్రమించుకోవడం పరిపాటిగా మారిందన్నారు. శివానందపురం సర్వే నెంబర్ 32 లో ఉన్న ప్రభుత్వ రోడ్డును అక్రమ దారులు అక్రమించారని, 40 ఏళ్లకు పూర్వమే ఇది గ్రావెల్ రోడ్డుగా ఉండేదని, ఇందులో విద్యుత్ స్తంభాలు, మంచినీటి పైపులైను, డ్రైనేజీ అండర్ డ్రైనేజీ ఉన్నాయని ఇదే రోడ్డుపై సిమెంట్ రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చూపాలని, లేని పక్షాన రానున్న రోజుల్లో శివానందపురం ప్రాంత ప్రజలతో కలిసి కార్పొ ేంషన్ కార్యాలయం నందు ఆందోళనలు చేపడుతామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌సిపి నగర కమిటీ సభ్యులు విజయ్ కుమార్ శివరాం ఆ ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

అసంపూర్తిగా ఉన్న గృహాలకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఖాజీపేట: రాష్ట్రంలో గత ప్రభుత్వ హాయంలో 2019 నుంచి 2024 మధ్య కాలంలో ప్రభుత్వ గృహాలు మంజూరై అసంపూర్తిగా ఉన్న అబ్దిదారులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం అదనంగా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. లకు రూ. 50/- వేలు, లకురు. 75/- వెలు నిర్ణయించగా ఖాజీపేట మండల పరిధిలో పునాది దశలో 20 ఇండ్లు, గోడల దశలో 110ఇండ్లు, కాంక్రిట్ దశలో 87 ఇండ్లు కలవని కావున సంబంధించిన లబ్దిదారులు అందరు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏప్రిల్ 20 వ తేదిలోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునే లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం అందిస్తున్నటు వంటి అదనపు ఆర్థిక సహయం అందుతుందని ఖాజీపేట యం.పి.డీ ఓ మరియు హౌసింగ్ ఎ.ఇ. తెలియజేశారు.

రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రేడియాలజీ అధికారులు

ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయకార్యదర్శి బత్తల అరుణ్ డిమాండ్

విశాలాంధ్ర-కడప రూరల్: రోగుల పట్ల నిర్లక్ష్యంగ వ్యవహరిస్తున్న రిమ్స్ అధికారుల పై చర్యలు తీసుకోవాలి అని ఎ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బత్తల అరుణ్ డిమాండ్ చేశారు. రోజుకు వందలాది మంది వచ్చే రిమ్స్ మెడికల్ ఒపీ లో రోగుల పట్ల డాక్టర్స్ మరియు టెక్నీషియన్స్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రేడియాలజీ డిపార్ట్మెంట్‌లో సిటి స్కానింగ్‌కి వెళ్తే అక్కడ స్కానింగ్ చేసిన తర్వాత రిపోర్ట్ అడిగితే 3 నుంచి 4 రోజులు పడుతుంది తరవాత రండి అని చెప్పి తరువాత రోజు వెళ్తే ఇంకా కాలేదు మరుసటి రోజు రామన్ని రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. రేడియాలజీ లోనే 10మంది పీజీ డాక్టర్స్ 3 మంది సీటీ టెక్నీషియన్స్ ఉన్న ఎందుకు సకాలంలో రోగులకి రిపోర్ట్స్ అందించలేకున్నారు అని హెచ్చరించారు.కిడ్నీ సమస్య తో ఒక పేషన్ట్ శనివారం సీటీ స్కానింగ్ చేపించుకున్నారు ఆ పేషన్ట్ సమస్య ఎక్కువ అవడం తో సోమవారం రిపోర్ట్స్ అడిగితే తిప్పుకుంటున్నారు అని అన్నారు, ఎక్స్ రే టెక్నీషియన్స్ రోగుల తో మాట్లాడే తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రి కనుక వచ్చే రోగులు పేద వారు వారికీ ఇక్కడ తప్పితే ఎక్కడ వైద్యం తీసుకోలేరు ఎం చెప్పిన చెల్లుబాటు అవుతుంది అనె అహంకారంతో నడుచుకున్నారు రోజుకు వందలాది మంది రోగులకి సకాలంలో రిపోర్ట్స్ అధించక పోవడం తో రోగులు ఏమి అనలేక తిరిగి తిరిగి వెళ్లిపోతున్నారు. పైగా రికమెండేషన్ అని ఎవరైనా చెప్పి మంచిగా కనిపిస్తే వెంటనే వారికీ అన్ని విధాలుగా సహకరించి వారికి మాత్రం వెంటనే రిపోర్ట్స్ అందజేయడం చేస్తున్నారు. అంటే పేద బడుగు బలహీన వర్గాల వారిపై ఒక విధంగా డబ్బులు ఉన్న వారికీ ఒక విధంగా వైద్యం చేయడం వైద్యాన్ని తాకట్టు పెట్టి పేదవారికి వైద్యం దూరం చేయడం సరి కాదన్నారు. వైద్యం అందరికి సమానంగా అందించి క్రమశిక్షణ పద్ధతిలో రోగుల పట్ల నడవడుచుకోవాలని వారు హెచ్చరించారు.

మైదుకూరు నియోజకవర్గాన్ని

అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్న పుట్టా

విశాలాంధ్ర - ఖాజీపేట: మైదుకూరు నియోజకవర్గాన్ని స్థానిక శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తున్నాడని ఖాజీపేట మండలం సన్నపల్లె గ్రామ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సోమల త్రివిక్రమరెడ్డి పేర్కొన్నారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ, విద్య, వైద్య రంగాల్లో మైదుకూరు నియోజకవర్గం దూసుకుపోతుందని తెలిపారు. పాడి పరిశ్రమ జీవనాధారమైన మైదుకూరు నియోజకవర్గానికి తాగు, సాగు నీరు తెచ్చి, ఈ నియోజక వర్గాన్ని మరో కోనసీమ చేసేందుకు ఎమ్మెల్యే పుట్టా పడుతున్న తపన నియోజకవర్గం ఏర్పడ్డ నాటి నుంచి మరే ఇతర ప్రజాప్రతినిధుల్లో చూడలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా చాపాడు, దువ్వూరు, మైదుకూరు, ఖాజీపేట మండలాల్లో కేసీ ఆయకట్టు కింద రెండు పంటలు పండించేందుకు రాజోలి జలాశయం నిర్మాణం కోసం ఆయన కూటమి ప్రభుత్వాన్ని ఒప్పించడం గర్వకారణం అన్నారు. మరోవైపు బ్రహ్మంగారి మఠం కింద ఉన్న ఆయకట్టును సస్యశ్యామలం చేసేందుకు బ్రహ్మం సాగర్‌ను నింపేందుకు కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా గ్రామీణ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని జిల్లాకు ఒకటి చొప్పున ఉండే జవహర్ నవోదయ పాఠశాలను మన మైదుకూరు నియోజకవర్గానికి తెప్పించేందుకు ఆయన చూపుతున్న కృషి ఎనలేనిదన్నారు. అంతేకాకుండా వైద్య పరంగా మైదుకూరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టు మార్టం గది, అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్, డయాలసిస్ సెంటర్ తదితర సౌకర్యాల కోసం ఆయన ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధికి కంకణ బద్ధులై, నిబద్ధతతో పనిచేస్తూ, మైదుకూరును ప్రగతి బాటలో పయనింప చేస్తున్నారని వివరించారు.

మామిడి రైతులు శిక్షణా కార్యక్రమాన్ని

సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర -రాజంపేట: ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మంగళ ావారం అనంత రాజంపేట ఉద్యాన కళాశాల ఆడిటోరియంలో జరిగే మామిడి రైతుల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన శాఖ అధికారులు వెంకట భాస్కర్, సురేష్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మామిడిలో పూత కింగ్ దశలో సస్యరక్షణ, ఫ్రూట్ కవర్స్ వినియోగం తదితర అంశాలపై అనంత రాజంపేట శాస్త్రవేత్తలచే ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. రాజంపేట డివిజన్, రైల్వే కోడూరు నియోజకవర్గ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఏపిఎంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి: తంబళ్లపల్లి నియోజకవర్గం బి.కొత్తకోట మండలం బడికాయలపల్లి-4వీవో సంఘమిత్ర భారతి పేరును ఆన్ లైన్ లో తొలగించిన గత ఏపిఎం మురళిపై చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. సోమవారం సంఘ సభ్యులతో కలిసి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ 2011లో గ్రామ సమాఖ్య తీర్మానం ప్రకారం సంఘమిత్ర భారతి నీ సభ్యులు ఎన్నుకున్నారని తెలిపారు. 2024 నవంబర్ నుంచి ఆన్ లైన్ లో సంఘమిత్ర భారతి పేరును అప్పటి ఏపీఎం మురళి తొలగించారని ఆరోపించారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాపితంగా ఆందోళనలు చేపడు తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి సలీంభాషా, జిల్లా ఉపాధ్యక్షుడు వేణు గోపాల్ రెడ్డి, సంఘమిత్ర భారతి, సభ్యులు రమణమ్మ, వెంకటలక్ష్మి, శంకరమ్మ, సులోచన, సుమిత్ర, లక్ష్మి దేవి, రత్నమ్మ పాల్గొన్నారు.

స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలి:డిహెచ్‌పిఎస్

విశాలాంధ్ర-కడప రూరల్: నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా అధికారుల దృష్టికి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి కే మునయ్య మరియు జిల్లా ఉపాధ్యక్షుడు పాలంపల్లె చంద్రగుప్తలు రామరాజు పల్లెలో స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ బిల్ టాప్ సర్కిల్ వైన్ షాప్ ల వద్ద స్పీడ్ బ్రేకర్ల మాదిరిగానే రామరాజు పల్లెలో గ్రామం మొదటి అంగన్వాడి స్కూలు వద్ద మరియు చివరి నాగార్జున స్కూల్ వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు నివారించాలని తెలియజేశారు. ప్రతిరోజు ఉదయాన్నే విద్యాసంస్థలు యోగివేమన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలు మరియు అనేక వాహనాలు తిరుగుతూ రామరాజు పల్లెలో ప్రజలు రోడ్లపైకి వస్తానే అతివేగంతో వాహనాలు వెళుతూ ఉండడం వలన గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కావున మానవతా దృక్పథంతో ఆలోచించి ప్రజల ప్రాణాలు పోకముందే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగింది.

వైవీయూలో మొదలైన లా పరీక్షలు

విశాలాంధ్ర-కడప వైవియూ: యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని మూడు, ఐదేళ్ల లా కళాశాలల విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలు సోమవారం యోగి వేమన విశ్వవిద్యాలయంలో ప్రారంభమయ్యాయి. మూడేళ్ల ఎల్.ఎల్.బి 3,5 సెమిస్టర్లు, ఐదేళ్ల లో సంబంధించి 3, 5, 7, 9 సెమిస్టర్లు చదువుతున్న విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఉదయం జరిగిన పరీక్షకు 572 మంది విద్యార్థులు హాజరు కాగా, మధ్యాహ్నం జరిగిన పరీక్షలను 173 మంది రాశారు. విశ్వవిద్యాలయ కులసచివులు ఆచార్య పుత్త పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కేఎస్వి కృష్ణారావు పరీక్ష కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. పరీక్షల ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్ ఆచార్య కాత్యాయని వివరించారు. పరీక్షల నిర్వహణలో అడిషనల్ సూపరింటిండెంట్లు డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ ముని కుమారి పర్యవేక్షించగా, పరిశీలకులుగా డాక్టర్ సుభాష్ చంద్ర, డాక్టర్ హరినాథ్ వచ్చారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఆచార్య కాత్యాయని తెలిపారు.

తప్పనిసరిగా క్షయ వ్యాధి పరీక్షలు చేసుకోవాలి

: డిప్యూటీ డిఎంహెచ్వో శైలజ

విశాలాంధ్ర -రాజంపేట: కుటుంబంలో ఒక వ్యక్తికి క్షయ వ్యాధి సోకితే వారితో పాటు కుటుంబ సభ్యులు, ఆ వ్యక్తితో పరిచయం ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సి.వై. టీబీ స్కిన్ పరీక్ష తప్పనిసరిగా చేసుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్వో శైలజా తెలిపారు. సోమవారం సి వై టీబీ స్కిన్ పరీక్షలు ప్రారంభోత్సవంలో భాగంగా కూచి వారి పల్లి, వరదయ్య గారి పల్లి సబ్ సెంటర్లో 6 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు, 8 మంది పరిచయం ఉన్నవారికి పరీక్షలు చేశారు. ఒకవేళ ఎవరికైనా స్కిన్ టెస్ట్ పరీక్షల్లో పాజిటివ్ వస్తే మూడు నెలలపాటు ప్రభుత్వం ఉచితంగా అందించే మందులను వాడాలన్నారు. ఈ పరీక్ష ద్వారా క్షయ వ్యాధి ఇన్ఫెక్షన్ ఉందో లేదో త్వరగా తెలుసుకోవచ్చన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులతో సన్నిహితంగా మెలిగే వారు తప్పనిసరిగా పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ జయప్రకాష్, ఏఎన్ఎం నూర్జహాన్, కల్పన, ఎం ఎల్ హెచ్ పి ఆలీషా, సుప్రియ, ఆశా వర్కర్లు సురేఖ, సుబ్బమ్మ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: కడప నగరపాలక సంస్థలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కమిషనర్ .మనోజ్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం ప్రజా సమస్యలను పరిష్కరించు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమమును నగరపాలక కాన్ఫరెన్స్ హాల్ నందు శాఖధిపతులు, అధికారులతో కలిసి ప్రజా సమస్యల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో భాగంగా మొత్తం 28 అర్జీలు వచ్చినవి ఇంజనీరింగ్ విభాగం యొక్క అర్జీలు 10 వచ్చినవి టౌన్ ప్లానింగ్ విభాగం యొక్క అర్జీలు 10 వచ్చినవి. రెవెన్యూ విభాగం యొక్క అర్జీలు 7 వచ్చినవి. కడప తాసిల్దార్ విభాగం యొక్క అర్జీ ఒకటి వచ్చింది. ప్రజలు ఇచ్చినటువంటి అర్జీలను శాఖాధిపతులు స్వయంగా వెళ్లి ఆ యొక్క సమస్యలను న్యాయ పద్ధతుల పరిష్కరించి విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు ఆదేశించారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పది పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా అదనపు ఎస్పీ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె: అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) యం.వెంకటాద్రి సోమవారం లక్కిరెడ్డిపల్లి మోడల్ స్కూల్ లో జరుగుతున్న 10 వ తరగతి పరీక్ష కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల చుట్టూ ఉన్న పరిసరాలను, భద్రతా చర్యలు, పరీక్షలు జరుగుతున్న తీరును అదనపు ఎస్పీ పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్ధవంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులు మరియు సిబ్బందిని ఆదేశించారు. పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు జిల్లాలోని పోలీస్ అధికారులు మరియు సిబ్బంది జిల్లాలో 10వ తరగతి పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు.పరీక్ష వ్రాసే విద్యార్థులు ఎలాంటి సెల్ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, పర్సులు మరియు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకెళ్లకుండా క్షుణ్ణంగా తనిఖీలు (ఫ్రిస్కింగ్) నిర్వహించామ్యాన్నారు.అన్ని పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ కేంద్రాల సమీపంలో ఎవరూ గుంపులుగా గుమికూడకుండా నిఘా ఏర్పాటు చేసామన్నారు.పరీక్షా కేంద్రాల వద్ద ఇన్విజిలేటర్లు మరియు పరీక్షకు కేటాయించిన సిబ్బంది తప్ప ఇతరులు లేకుండా చూస్తున్నామన్నారు. పరీక్ష కేంద్రాల్లో మరియు చుట్టుపక్కల పరిసర ప్రాంతాల్లో పరీక్ష ముగిసేంతవరకు జిరాక్స్/ప్రింటింగ్ సెంటర్లు మూసివేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.పరీక్షలు కొనసాగుతున్నంత సేపు మొబైల్ పెట్రోలింగ్ బృందం నిరంతరం పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు.పరీక్షా సమయంలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూస్తున్నారు. పరీక్ష ముగిశాక ప్రశ్నపత్రాల తరలింపు, సమాధాన పత్రాలు డిపాజిట్ చెయ్యడానికి పటిష్ట ఎస్కార్ట్ ఏర్పాటు చేశామన్నారు.. ప్రతిరోజు పరీక్ష పూర్తయ్యేవరకు సిబ్బంది అనునిత్యం అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా, సాఫీగా జరగడానికి పోలీస్ శాఖ తరపు నుండి అన్ని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామన్నారు.

శాంతియుత నిరసనలు

విశాలాంధ్ర:-కడప: డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో గత 17 సంవత్సరాలుగా పరిష్కారం దొరకని ప్రధాన సమస్యల పరిష్కారం కొరకు మార్చి 17, 24 తేదీలలో రెండు సోమవారం జిల్లాలోని జిల్లా సమన్వయకర్త ఆఫీసుల వద్ద నిరసనలు అలాగే ఈ నెల 27వ తేదీ డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ మంగళగిరి గుంటూరు దగ్గర గాంధీ పద్ధతులలో శాంతియుతమైన నిరసనలు తెలపాలని కార్యక్రమాలు చేయబోతున్నట్లు స్టేట్ యూనియన్ పిలుపునిచ్చిన మేరకు మన వైఎస్సార్ కడప జిల్లా పైన తెలుపబడినటువంటి కార్యక్రమాలు జరుగుతాయి ఇది ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు కాదు శాంతియుతంగా నిరసనలు మాత్రమే తెలుపుతున్న. అని జిల్లా యూనియన్ ప్రెసిడెంట్ విజయ్ జాయింట్ సెక్రెటరీ సుబ్బరాజ. ప్రధాన అజెండా ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ సిబ్బంది యొక్క 17 సంవత్సరాల సర్వేసుని పరిగణలోకి తీసుకొని ఫీల్డ్ సిబ్బంది అందరినీ ప్రభుత్వ పరిధిలో ప్రభుత్వ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించి 7 లో కేటగిరి క్యాడరు అమలు మరియు కనీస, కనీస వేతనం అమలు చేయాలి.2. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ఉద్యోగి చనిపోయిన కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్గ్రేషియో,రిటైర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు, ప్రభుత్వ ఉద్యోగాలలో వెయిటేజీ కల్పించాలి. 3. డాక్టర్ ఎన్టీఆర్ విఎస్ ఫీల్డ్ సిబ్బందికి అంతర్గత ప్రమోషన్లు కల్పించాలన్నారు.

పోలీస్ క్రికెట్ స్టేడియంలో

పిచ్ రోలర్ ప్రారంభించిన ఎస్పీ

విశాలాంధ్ర-కడప కార్పోరేషన్: నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయం సమీపంలోని పోలీస్ క్రికెట్ స్టేడియం లో అత్యాధునిక పిచ్ రోలర్ ను జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ గారు సోమవారం ప్రారంభించారు. ప్రస్తుతమున్న పిచ్‌ను క్రికెట్ టోర్నమెంట్‌లకు అనుకూలంగా తీర్చిదిద్దే ప్రక్రియ లో భాగంగా రోలర్ ను తెప్పించారు. రోలర్ కు ఎస్పీ పూజ నిర్వహించి స్వయంగా డ్రైవ్ చేసి పరిశీలించారు. అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది కానివారైన ఇతరులు కూడా స్టేడియం ను అద్దె ప్రాతిపదికన ఉపయోగించుకోవచ్చునన్నారు.

చంద్రబాబు ఎప్పుడూ అధికారంలోకి వచ్చినా

వర్షాలు పడవు

పి.రవీంద్రనాథ్ రెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్: చంద్రబాబు. ఎప్పుడు అధికారంలోకి వచ్చిన తాండవం చేస్తుందని వర్షాలు పడవని ఒకవేళ పడిన రైతులకు నష్టం వాటిల్లే విధంగా ఉంటుందని వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఈ మేరకు నగరంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. ఆయనకు రాయలసీమపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. చంద్రబాబు గత పాలనలోనే తెలంగాణ అక్రమంగా ప్రాజెక్టులు కట్టిందన్నారు. అప్పట్లో చంద్రబాబు ఓటుకు నోటు కేసు వల్ల ఒక్క మాట మాట్లాడలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం శ్రీశైలంలో 800 అడుగుల్లోనే నీటిని వాడుకుంటుంది.రాయలసీమ ప్రజలను తాకట్టు పెట్టిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. కర్ణాటకలో ప్రాజెక్టులు కడుతున్నా ఆ నాడు చంద్రబాబు పట్టించుకోలేదన్నారు. కేవలం 50 రోజుల్లోనే ఇప్పుడు రాయలసీమ రిజర్వాయర్లను నింపుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే వైయస్సార్ పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని పెంచారన్నారు. వాళ్ళ స్వార్థ రాజకీయాల కోసం ప్రజల్ని బలితీసుకోవడం మంచిది కాదన్నారు. భవిష్యత్తులో రైతులు చొక్కా పట్టుకుని నిలదీసే రోజు వస్తుందన్నారు. వైఎస్సార్సీపీ రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ కోసం పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం దన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి బి హెచ్ ఇలియాస్ వెంకటేశ్వర్లు గుంటి నాగేంద్ర , శ్రీరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సబ్ జైలు తనిఖీ

విశాలాంధ్ర-రాయచోటి:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జి.శ్రీదేవి, అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారి సూచనల మేరకు సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప ఎస్.బాబా ఫక్రుద్దీన్ రాయచోటి సబ్ జైలు లీగల్ ఎయిడ్ క్లినిక్ ను తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రాధాన్యతను తెలియజేశారు. జైలు లోపల ఖైదీల హక్కులు, ఉచిత న్యాయ సహాయము, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టము, ఖైదీలతో మాట్లాడి వారి కేసు వివరాలను, ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు.